ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ :03-10.2025 సమయం :07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ నెల చివరి నాటికి భారత్ - చైనా దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సేవలను పునరుద్ధరించాలని ఇరు దేశాలు అంగీకరించాయి.
2. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ పథకం కింద - ప్రభుత్వానికి లక్షా 15 వేల 351 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు దరఖాస్తులు అందాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ట్రాక్టర్ ట్రాలీ వంతెనపై నుంచి నదిలో పడిపోవడంతో 10 మంది మరణించారు.
4. భారత్, వెస్టిండిస్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది.

-------------------------

**India - China**

ఈ నెల చివరి నాటికి భారత్ - చైనా దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సేవలను తిరిగి ప్రారంభించాలని ఇరు దేశాలు అంగీకరించాయి. భారత్, చైనా మధ్య సంబంధాలను క్రమంగా మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో భాగంగా ఈ చర్య చేపట్టారు. ఈ విమాన సేవలను తిరిగి ప్రారంభించడం, సవరించిన విమాన సేవల ఒప్పందంపై ఇరు దేశాల పౌర విమానయాన అధికారులు చర్చలు జరిపారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందం భారత్, చైనాల ద్వైపాక్షిక, ప్రజల మధ్య సంబంధాలు మరింత పటిష్టం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**VAISHNAW - ELECTRONICS**

ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ పథకం కింద - ప్రభుత్వానికి ఒక లక్షా 15 వేల 351 కోట్ల రూపాయల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య చారిత్రాత్మకమైనదని అన్నారు. గత పదకొండేళ్ళుగా ప్రభుత్వం చేసిన కృషి ఇప్పుడు - పెట్టుబడి, ఉపాధి కల్పన, ఉత్పత్తిగా రూపాంతరం చెందుతోందని అశ్విని వైష్ణవ్ అన్నారు.

**బైట్ ... వైష్ణవ్**

**NSD**

-------------------------

**AMITH SHAH**

దేశ ప్రజలు సంవత్సరానికి కనీసం ఐదు వేల రూపాయల విలువైన ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఈ చర్య వల్ల లక్షలాది మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. నిన్న ఢిల్లీలో ఖాదీ ఉత్పత్తులపై దేశవ్యాప్త రాయితీ, అమ్మకాలను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి... గత పదకొండు సంవత్సరాల్లో ఖాదీ, గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల అమ్మకాలు ఐదు రెట్లు పెరిగాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా స్వదేశీ భావనను ప్రోత్సహించి, దాన్ని ఆర్థికాభివృద్ధితో అనుసంధానించేలా ప్రజలకు ప్రేరణనిచ్చారని ఆయన పేర్కొన్నారు. ఖాదీ మహోత్సవం *2025* లో భాగంగా నవంబర్ 5 వరకు ఖాదీ వస్త్రాలపై 20 శాతం, గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తులపై 10 శాతం రాయితీ - వినియోగదారులకు లభిస్తుందని తెలిపారు.

**బైట్ ... అమిత్ షా**

**NSD**

------------------------

**JAISHANKAR-AIRBUS INDIGO**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రాంమోహన్ నాయుడు నిన్న న్యూఢిల్లీలో ఎయిర్‌బస్, ఇండిగో అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేయడం భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలను మరింతగా పెంచడంపై వారు చర్చించారు. దేశ స్వావలంబన, స్థిరమైన వృద్ధి, తయారీ భాగస్వామ్యాలు, గ్రీన్ ఏవియేషన్ వంటి రంగాలపై కూడా చర్చించారు.

**NSD**

------------------------

**MP-ACCIDENT**

మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లా, జామ్లి గ్రామంలో ట్రాక్టర్ ట్రాలీ వంతెనపై నుంచి నదిలోకి పడిపోవడంతో 10 మంది మరణించారు. దుర్గా విగ్రహ నిమజ్జనం నుండి 14 మంది భక్తులు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. జిల్లా యంత్రాంగం, స్థానికుల సహకారంతో సహాయ చర్యలు చేపట్టారు.

ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. మృతి చెందినవారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి యాభై వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు. గాయపడిన వారికి సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

**NSD**

------------------------

**REV RAJNATH KUTCH**

సర్ క్రీక్ ప్రాంతంలో దుస్సాహస చర్యలకు పాల్పడితే నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌ను హెచ్చరించారు. గుజరాత్ భుజ్ జిల్లాలోని సైనిక కేంద్రంలో నిన్న మాట్లాడుతూ... ఆపరేషన్ సింధూర్ సమయంలో, లేహ్ నుంచి సర్ క్రీక్ వరకు మన దేశ రక్షణ వ్యవస్థలోకి పాకిస్తాన్ ప్రవేశించడంలో విఫలమైందని అన్నారు. భారత్ పాకిస్తాన్ రక్షణ వ్యవస్థకు భారీ నష్టం కలిగించగలదన్న బలమైన సందేశాన్ని ప్రపంచానికి తెలియజేసిందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**------------------------**

**BJP - RAHUL GANDHI**

ప్రజాస్వామ్యం, వాక్ స్వేచ్ఛపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బిజెపి ఖండించింది. నిన్న న్యూఢిల్లీలో బిజెపి సీనియర్ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తే ప్రజలు సహించరని అన్నారు. భారత్ ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని రవిశంకర్ ప్రసాద్ చెప్పారు.

**NSD**

**------------------------**

**PUTIN - INDIA**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్‌లో భారత్ ను సందర్శిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వార్షిక శిఖరాగ్ర సమావేశం జరుపుతారు. నూతన సంవత్సరానికి ముందు ఈ పర్యటన జరుగుతుందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ధృవీకరించారు. 2022 ప్రారంభంలో ఉక్రెయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత, రష్యా నాయకుడు భారత్ లో చేస్తున్న తొలి పర్యటన ఇది.

**NSD**

**------------------------**

**TEST SERIES - IND VS WI**

అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమైన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత బౌలర్ల దాటికి 162 పరుగులకే వెస్టిండీస్ ఆలౌట్ అయింది. ముందుగా వెస్టిండీస్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ 4 వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీశారు.

అనంతరం బ్యాటింగ్ కు దిగిన భారత్ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 53 పరుగులు, శుభ్ మన్ గిల్ 18 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు.

**NSD**

**------------------------**

**REV. IMD WEATHER**

బీహార్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, రెడ్ అలర్ట్ జారీ చేసింది. అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లో కూడా ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, కోస్తా ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో ఇటువంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది.

**NSD**

**------------------------**

**GAURAV** **EP-I**
**02.10.25**
**REV. IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued a red color warning for very heavy to extremely heavy rainfall over Bihar tomorrow. The Met department also forecast heavy to very heavy rainfall Assam,

Meghalaya, Chhattisgarh, East Madhya Pradesh, East Uttar Pradesh, Jharkhand, Odisha, Sikkim and West Bengal tomorrow. Similar conditions are predicted over Arunachal Pradesh, Coastal Andhra Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Tamil Nadu, Puducherry and Karaikal. Meanwhile, thunderstorms accompanied by lightning and gusty winds are expected over Coastal Andhra Pradesh, East Uttar Pradesh and Gangetic West Bengal. **In Delhi NCR, the weather department has predicted rainfall accompanied by thunderstorms and lightning in the next 24 hours.**

**<><>BHANU/1939 HRS**

**GAURAV EP I**
**2.10.25**

**BJP - RAHUL GANDHI**

BJP today condemned the alleged remarks of Congress leader Rahul Gandhi over democracy and freedom of speech. Briefing media in New Delhi this afternoon, senior BJP leader Ravi Shankar Prasad claimed that public will not vote for Congress if he goes abroad and insults India. Mr Ravishankar Prasad stressed that India is the world's fourth largest economy and is on its way to becoming the third largest economy.

**( S/B RAVISHANKAR https://x.com/ANI/status/1973714882701779030 )**

**<><>Suparna/Anand/1948 hrs**

**TRIPTI MP-I**
**03.10.2025**
**JAISHANKAR-AIRBUS INDIGO**

External Affairs Minister Dr. S. Jaishankar and Civil Aviation Minister Ram Mohan Naidu Kinjarapu held a high-level meeting with top executives from Airbus and IndiGo in New Delhi yesterday. The focus of the talks was on strengthening India’s civil aviation sector and deepening economic ties

between India and Europe. In line with India’s push for self-reliance and sustainable growth, the discussions also touched on areas including technology transfer, manufacturing partnerships, and green aviation.

Dr. Jaishankar, in a post on social media, said he was pleased to engage with the leadership of Airbus and IndiGo, alongside his cabinet colleague. He highlighted the growing India-Europe connection and emphasized the strategic opportunities arising from India’s rapid infrastructure and economic transformation. <>

CB/ IANS/ 0500

**TRIPTI MP-I**

**03.10.2025**

**MP-ACCIDENT**

In Madhya Pradesh, 10 people have been killed after a tractor-trolley they were traveling in fell off a small bridge into a River in Jamli village of Khandwa district. A total of 14 devotees were in the trolley, returning from Durga idol immersion when the accident occurred. Rescue and relief operation continued late into the night with the district administration and local villagers actively involved in the search.

"Prime Minister Narendra Modi has expressed profound sorrow over the accident and extended his solidarity to the families of those who lost their lives in the tragedy. He has prayed for speedy recovery of the injured and announced an ex-gratia of two lakh rupees to the next of kin of each deceased and fifty thousand rupees each for those injured. Chief Minister Mohan Yadav has announced an ex-gratia of four lakh rupees for the families of the deceased. <<>>

**<<>> CB/ 0514**

**PM- MP ACCIDENT**

Prime Minister Narendra Modi has expressed profound sorrow and solidarity with the families of those who lost their lives in a tragic accident in Khandwa, Madhya Pradesh.

In a post on X today, Prime Minister Narendra Modi expressed deep sadness over the loss of lives in the accident. He said his thoughts are with the affected families during this difficult time and added that he is praying for the speedy recovery of the injured.

Mr. Modi has also announced an ex-gratia of two lakh rupees for each bereaved family and fifty thousand rupees for those injured.

The incident occurred today in Jamli village, Khandwa district, when a

tractor-trolley carrying villagers plunged into the Abna River as devotees were returning from Durga idol immersion. The makeshift bridge collapsed under the vehicle’s weight around 5 PM, leading to the deaths of at least 10 people. Rescue operations continued late into the night.

Chief Minister Mohan Yadav has announced an ex-gratia of four lakh rupees for the families of the deceased and has directed officials to ensure proper medical care for the injured.

The state government has deployed State Disaster Response Force, SDRF, teams and medical personnel to assist with rescue and recovery efforts.

**BAIG: AVINASH NP-II 02.10.2025**

**PUTIN INDIA VISIT**

Russian President Vladimir Putin will visit India in December for an annual summit with Prime Minister Narendra Modi, according to the Kremlin.

Kremlin spokesman Dmitry Peskov today confirmed that the visit is scheduled to take place before the New Year. The spokesman added that preparations for the visit are in full swing.

This is set to be the Russian leader's first visit to India since the start of the Ukraine conflict in early 2022.

<>BAIG/NET/SOURCES/0252 HRS

**TRIPTI MP-II**
**03.10.2025**

**CRICKET -IND VS WI**

In Cricket, India will resume its first innings at an overnight score of 121 for two against West Indies in the first test of two match series at Narendra Modi Stadium in Ahmedabad today. K.L. Rahul on 53 and Shubman Gill on 18 were at the crease when stumps were drawn on day one yesterday. Yashasvi Jaiswal made 36.

Earlier, electing to bat first, the visitors were all out for 162 in their first innings. For India, Mohammad Siraj took 4 wickets while Jasprit Bumra took 3.<><>

**BIMAL/ NET/0502**

**India - China**

India and China have agreed to resume direct air services connecting designated points in both countries by late October. In a statement, External Affairs Ministry said that the civil aviation authorities of the two countries have been engaged in technical-level discussions on resuming direct air services and on a revised Air Services Agreement. This is being done since earlier this year as part of the government's approach towards gradual normalization of relations between India and China. Following these discussions, the decision to resume direct air services connecting have been taken, in keeping with the winter season schedule, subject to commercial decision of the designated carriers from the two countries and fulfilment of all operational criteria. External Affairs Ministry said this agreement of the civil aviation authorities will further facilitate people-to-people contact between India and China, contributing towards the gradual normalisation of bilateral exchanges.